# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 57 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 19 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## నిండు గర్భిణిని గొడ్డలితో నరికి చంపిన మామ..

హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే ఉదయం): కులం పట్టింపు ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. కడుపులో బిడ్డను మోస్తున్నదని కూడా చూడకుండా కోడలిని ఓ కసాయి మామ గొడ్డలితో నరికి చంపిన అమానవీయ ఘటన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. కొడుకు తమ కులం కాని అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకోవడాన్ని సహించలేక ఈ దారుణానికి ఒడిగట్టాడు. వివరాల్లోకి వెళితే.. దహెగాం మండలం గెర్రె గ్రామానికి చెందిన శేఖర్ (బీసీ కులం) అదే గ్రామానికి చెందిన రాణి (ఎస్టీ కులం) అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరి వివాహం శేఖర్ తండ్రి సత్తయ్యకు ఏమాత్రం ఇష్టం లేదు. కులాంతర వివాహం చేసుకోవడంపై కుమారుడిపై, కోడలిపై తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నాడు. ఇదిలా ఉండగా, రాణి గర్భం దాల్చింది. ప్రస్తుతం ఆమె ఎనిమిది నెలల నిండు గర్భిణి. త్వరలో తమ కుటుంబంలోకి కొత్త బిడ్డ రాబోతోందన్న ఆనందంలో శేఖర్, రాణి దంపతులు ఉన్నారు. వారి సంతోషాన్ని చూసి ఓర్వలేకపోయిన సత్తయ్య, కిరాతకంగా ప్రవర్తించాడు.

# ప్రశాంతంగా బిసి బంద్

### ర్యాలీలు.. రాస్తారోకోలతో ఆందోళన
### బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
### బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బంది
### బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు
### అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు





**హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే ఉదయం)**

బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరనస చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా ..మిగతా 2లో



## సరూర్ నగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా దీపావళి వేడుకలు

### శ్రీ లక్ష్మీదేవి పూజల్లో పాల్గొన్న డైరెక్టర్ ఫైనాన్స్ రెడ్డి

వనస్థలిపురం, అక్టోబర్ 18(నమస్తే ఉదయం) వనస్థలిపురం లోని సరూర్ నగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన శ్రీ లక్ష్మీదేవి పూజల్లో టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్) కృష్ణారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఫైనాన్సు కృష్ణారెడ్డిని అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ పూజా కార్యక్రమంలో సర్కిల్ ఎస్ ఏ ఓ రమణారెడ్డి, డి ఈ (టెక్నికల్) రాజారాం రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ భగవాన్ సింగ్, శేఖర్ రెడ్డి, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ కే శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, పర్సనల్ ఆఫీసర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు



ఎస్ ఈ చంద్రశేఖర్ ను సన్మానిస్తున్న ఏ ఏ ఓ రాజు

## ఇబ్రహీం బాగ్ విద్యుత్ కార్యాలయంలో ఘనంగా దీపావళి వేడుకలు

### శ్రీ లక్ష్మీ పూజలు చేసిన ఎస్ఇ చంద్రశేఖర్

నార్సింగి, అక్టోబర్ 18(నమస్తే ఉదయం) నార్సింగి లోని ఇబ్రహీం బాగ్ విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో దీపావళి పండుగ పురస్కరించుకొని శ్రీ లక్ష్మీదేవి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన లక్ష్మీదేవి పూజల్లో సైబర్ సిటీ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ చంద్రశేఖర్, డివిజన్ డి ఈ రమేష్ చంద్ర, సర్కిల్ డి ఈ (టెక్నికల్) రాంబాబు, ఏడిఈ (సిఎస్ సి) సైదులు, ఈ ఆర్ ఓ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ రాజు,1104 ఉద్యోగ సంఘం నాయకుడు ఎం భాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ లు మణికంఠ, హేము నాయక్, ఏ ఈ (టెక్నికల్) పి శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్లు రత్నం, రవి, ప్రైవేట్ అకౌంట్ ఏజెన్సీ కాంట్రాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఉ త్తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన దీపావళి వేడుకల్లో పాల్గొన్న సీఈ ప్రభాకర్

## విద్యుత్ సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా శ్రీ లక్ష్మీదేవి పూజలు

### పూజల్లో పాల్గొన్న మెట్రో జోన్ సీఈ ప్రభాకర్

హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే ఉదయం) విద్యుత్ సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో దీపావళి పండుగ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం చంద్ర విహార్ భవనంలో గల విద్యుత్ సెంట్రల్ సర్కిల్ కార్యాలయంలో దీపావళి పండుగ పురస్కరించుకొని శ్రీ లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ పూజల్లో మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్, సెంట్రల్ సర్కిల్ ఎస్ ఇ వెంకన్న, ఎస్ ఏ ఓ సమ్మయ్య, డిఈ ఎం ఆర్ టి సమ్మయ్య, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీకాంత్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ నంద, అసిస్టెంట్ ఇంజనీర్ (టెక్నికల్) సంపత్ రెడ్డి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు నిరంజన్, వెంకట్రాం, శ్రీధర్, ప్రసూన, విజయ రాణి, తదితరులు పాల్గొన్నారు.



## ఏసీ గాడ్స్ విద్యుత్ ఈఆర్ఓ కార్యాలయంలో శ్రీ లక్ష్మీదేవి పూజలు

మెహదీపట్నం, అక్టోబర్ 18(నమస్తే ఉదయం) మెహదీపట్నంలోని ఏసీ గాడ్స్ లో గల విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన శ్రీ లక్ష్మీదేవి పూజల్లో ఈ ఆర్ ఓ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ పిఎం రాజు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రశాంత్, ఉద్యోగులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులను పట్టించుకోకపోతే
## ఉద్యోగుల వేతనంలో కోత

### శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్య
### తల్లిదండ్రులను పట్టించుకోకపోతే 15 శాతం వరకు కోత విధిస్తామని వెల్లడి
### తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అన్న ముఖ్యమంత్రి




**హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే ఉదయం)**

తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో 10 నుంచి 15 శాతం కోత విధించి ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతా జమ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉ ద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉ ప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, ఉద్యోగుల జీతం వారి ఖాతాలో జమ అయిన వెంటనే, కొంత మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతాలో వేసేలా చట్టం తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు.

### పాక్‌లోని ప్రతి అంగుళం
## బ్రహ్మోస్ రేంజ్‌లోనే..
### రాజ్‌నాథ్ వార్నింగ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (నమస్తే ఉదయం)**



పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉ ందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని దాయాదిని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు.

### జీఎస్టీ సంస్కరణలతో
## కొనుగోళ్ల జోరు

### అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
### మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్




**న్యూఢిల్లీ, అక్టోబర్ 18 (నమస్తే ఉదయం)**

ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# ప్రశాంతంగా బీసీ బంద్

మొదటి పేజీ తరువాయి...

అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణెశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను




శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్

నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు కావాలంటే రాజ్యాంగ సవరణ చెయ్యాలి

### తెలంగాణ మున్సిపల్ సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

### కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పైన పోరాటం నిర్వహించాలి

రాజేంద్రనగర్, అక్టోబర్ 18 (నమస్తే ఉదయం) బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు కావాలంటే రాజ్యాంగ సవరణ చెయ్యాలని తెలంగాణ మున్సిపల్ సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ బిసి బంద్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని జీవో నెంబర్ 9 తీసుకురావడం జరిగిందన్నారు..కొందరు హైకోర్టుకు వెళ్లడంతో స్టే విధించడం జరిగింది. రాజ్యాధికారం లోనికి రావాలని కోరు కుంటున్నాను. నాకు ఉన్న అవగాహన ఈ విధంగా ఉన్నది.ఈ దేశంలో మొత్తం మార్పు వస్తుందని బీసీలలో మౌలిక మార్పులు వస్తావని అనుకోను. మౌలిక మార్పు అంటే ఈ దేశంలో ఉన్నటువంటి సంపద, వ్యవసాయ భూములు వారి చేతిలోకి రావాలి అది సాధ్యం కాదు. భారతదేశ%శీ% లో 52% నుండి 60 శాతం వరకు ఉంటారనే నాకు ఒక అంచనా బీసీల జనగణన జరగాలి అప్పుడు బీసీల జనాభా తేలుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ బీసీల కులగనన జరపడం లేదు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీలకు 42 శాతం అమలు చేయాలని అన్ని పార్టీలు ఒప్పుకోవడం జరిగింది. ఏ ఒక్క పార్టీ కూడా ఇలా చట్టం చేస్తే సాధ్యం కాదు అని కూడా చెప్పలేదు. ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఇలా చేస్తే కోర్టులు కొట్టు వేస్తాయని చెప్పలేదు. అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఒక చట్టం చేసి గవర్నర్ కు పంపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన చట్టాన్ని సంతకం చేయకుండా రాష్ట్ర గవర్నర్ పక్కన పెట్టారు. ఆగమేఘాల మీద రాష్ట్ర ప్రభుత్వం జీవో , ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఎన్నికలకు వెళ్లడం జరిగిందన్నారు ఈ విషయం పై కొందరు వ్యక్తుల హైకోర్టులో కేసు వేయడంతో హైకోర్టు స్టే విధించడంతో ఎన్నికలు ఆగిపోవడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉన్న కాసు బ్రహ్మానందరెడ్డి 1966లో ఒక ఐఏఎస్ అనంతరామన్ ఆఫీసర్ని బీసీల మీద స్థితిగతులను అధ్యయనం చేయడానికి ఒక కమిషన్ వేశారు.అనంతరామన్ కమిషన్ అధ్యయనం చేసి బీసీలు చాలా వెనకబడి ఉన్నారని ప్రధాన జన స్రవంతిలోకి రావాలంటే బీసీలకు రిజర్వేషన్లు 25% ఇవ్వాలని నివేదిక ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం 1970 సంవత్సరంలో 25 శాతం ఇస్తామని ప్రభుత్వం ఒక జీవో ఇవ్వడం జరిగింది. దానిమీద కొందరు వ్యక్తులు 1971లో హైకోర్టుకు వెళ్లడంతో దాన్ని కోర్టులో కొట్టివేయడం జరిగింది. దాని తర్వాత అధికారంలో ఉన్న పార్టీ 1981లో మురళీధర్ రావు కమిషన్ వేశారు మళ్లీ బీసీల మీదనే అధ్యయనం చేయడానికి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి రావాలంటే బీసీలను చైతన్యపరిచి ఎన్టీ రామారావు అధికారంలోకి రావడం జరిగింది. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి అయిన తరువాత 1986లో 25 శాతం ఉన్నటువంటి బీసీల శాతం 44 శాతానికి పెంచుతూ ఒక జీవో తీసుకు రావడం జరిగింది. రాష్ట్రంలో దీనికి వ్యతిరేకంగా అప్పుడు పెద్ద ఉద్యమం జరిగి రోడ్లమీదకి వచ్చి ఆందోళన, పోరాటాలు



నిర్వహించడం జరిగింది. కొందరు వ్యక్తులు ఎన్టీ రామారావు తీసుకువచ్చిన జీవో మీద హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఆ యొక్క జీవో ను కొట్టి వేసింది. హైకోర్టు రెండు కారణాలు చెప్పింది ఎందుకు కోర్టులో కొట్టి వేశామో తెలుసా అని ప్రశ్నించడం జరిగింది. బీసీలు ఒకసారి 25% మరోసారి 44% అంటున్నారు.మీకు బీసీల శాతం ఎంత ఉందో మీకు తెలుసా అని అడగడం జరిగింది.

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 50 శాతం కంటే రిజర్వేషన్లు మించకూడదు అని తీర్పులు ఉన్నాయి కనుక మీరు 50 శాతం మించి పనులు మీరు చేయకూడదని చెప్పింది. ఇదే కారణంతో ఇప్పుడు 42 శాతం ఇచ్చినటువంటి రిజర్వేషన్ల మీద హైకోర్టు స్టే విధించడం జరిగింది.

భారతదేశంలో ఎక్కడ కూడా బీసీలకు రిజర్వేషన్లు లేవా అంటే ఉన్నవి తమిళనాడు రాష్ట్రంలో. భారతదేశ%శీ%లో 1950 లో రాజ్యాంగం అమలు లోకి వచ్చిన తర్వాత ఆనాడు ఎస్సీ,ఎస్టీలకు అంబేద్కర్ ఎన్నో పోరాటాలు చేసి రిజర్వేషన్లు రాజ్యాంగ ప్రకారం జనగణన ఉన్నందున అమలు చేశారు.బీసీలకు రిజర్వేషన్లు లేవు బీసీలు ఎప్పుడైనా ఆందోళన పోరాటాలు చేసి ముందుకు వచ్చి కోరుకుంటే అప్పుడు రాజ్యాంగం లో అంబేద్కర్ ఏమి చేశాడంటే ఒక ప్రయత్నం చేశాడు. అది ఏంటంటే ఆర్టికల్ 46 లో బలహీన వర్గాలు అని ఒక ప్రయోగం చేశాడు.ఆర్టికల్ 340, 341 ప్రకారం ఆయా రాష్ట్రాలలో ఒక కమిషన్ వేసి ఆ రిపోర్టు ప్రకారం బీసీల రిజర్వేషన్లు ఇవ్వవచ్చు అని ఒక ఆధారం ఉంది. దాని ఆధారం చేసుకుని తమిళనాడులో పెరియార్ రామస్వామి బలమైన నాయకుడు కావడంతో ఆ రాష్ట్రంలోనే ఉన్న బడుగు బలహీన వర్గాలకి రాజకీయ,విద్య,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ కావాలని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించడం జరిగింది. అప్పుడు ఉన్న భారత ప్రధానమంత్రి నెహ్రూ ఆ రాష్ట్రంలోనీ జరుగుతున్న పోరాటం గురించి ఆలోచన చేసి అప్పుడు పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి తమిళనాడు రాష్ట్రానికి రిజర్వేషన్లు అమలు చేసుకోవడానికి అనుమతి ఇచ్చింది. భారత రాజ్యాంగం ఏర్పడిన తరువాత మొట్ట మొదటి సారి రిజర్వేషన్ల తమిళనాడులో రాజ్యాంగ సవరణ చేసిన తర్వాత రిజర్వేషన్లు 69 శాతానికి పెంచడం జరిగింది. తెలంగాణలో బీసీలకు ఇప్పుడు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలంటే భారత రాజ్యాంగ బద్దంగా సవరణ జరగాలి. పార్లమెంట్ లో ఎంపీలు చర్చ చేసి మెజార్టీ సభ్యులు రిజర్వేషన్లు మీద ఆమోదం పొంది రాజ్యాంగ భద్రత ఉండాలి అప్పుడే రిజర్వేషన్లు అమలవుతాయి. భారతదేశం లోనీ ఒక తమిళనాడు రాష్ట్రంలో 69 శాతం మించి ఇచ్చినారనీ దేశంలో అన్ని రాష్ట్రాలలో కూడా ఉండాలనీ ఒక పెద్ద చర్చ జరిగింది. అప్పుడు ఉన్న అటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కాక కాలేకర్ కమిషన్ వేయడం జరిగింది. కాకా కాలేకర్ ఇచ్చిన రిపోర్టును ప్రభుత్వం చెత్త బుట్టలో వేశారు తరువాత అధికారం కోల్పోవడం జరిగింది. జనతా ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే కాకా కాలేకర్ ఇచ్చిన కమిషన్ రిపోర్టును బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పడం జరిగింది.1978 సంవత్సరంలో జనతా ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. కాకా కమిషన్ ఇచ్చిన రిజర్వేషన్ రిపోర్టును పక్కకు పెట్టి. మరొక బీపీ మండల్ కమిషన్ వేయడం జరిగింది. తరువాత జనతా ప్రభుత్వం అధికారం కూడా కూలిపోవడం జరిగింది. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ అధికారంలోకి రావడం జరిగింది. బీసీల మీద మళ్లీ కమిషన్ వేసి బుట్ట దాఖల్ చేయడం జరిగింది.1991 ఆగస్టు 7వ తేదీన వీపీ సింగ్ ప్రభుత్వం ఏర్పాటు కావడం జరిగింది. నేను బీపీ మండల్ కమిషన్ అమలు చేస్తున్న అని చెప్పి, రాజకీయ, విద్య , ఉద్యోగ రంగాల్లో 27 శాతం అమలు చేయడం జరిగింది. అప్పుడు సుప్రీంకోర్టు కూడా రిజర్వేషన్లు 50% కన్నా ఎక్కువ మించలేదు అని ఒప్పుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో చట్ట ప్రకారం ఆర్డినెస్ ప్రకారం రిజర్వేషన్లు అమలు కావు కేంద్ర ప్రభుత్వం మీద పెద్ద ఎత్తున ఒత్తిడి తీసుకువచ్చి రాజ్యాంగ సవరణ చేస్తేనే బీసీలకు రిజర్వేషన్లు అమలు అవుతాయి. ఈ యొక్క అంశాన్ని దేశంలోని అన్ని బీసీ వర్గాలు ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నాయకులు ఒక విధంగా ఉంటే దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయకుండా కాలయాపన చేయడం జరుగుతుంది. బీసీల మీద కపట ప్రేమ ఉపయోగిస్తుందని జైపాల్ రెడ్డి ఆరోపించారు.



జేఏసీ ఆధ్వర్యంలో బంద్ లో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ బిసి నాయకులు

## జనగామ జిల్లా కేంద్రంలో బిసి జేఏసీ బంద్ విజయవంతం

### బంద్ కు మద్దతు తెలిపిన ఎంఆర్పిఎస్, అంబేద్కర్ సంఘం, మాదిగ కుల సంఘం, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ సంఘాలకి కృతజ్ఞతలు తెలిపిన బిసి జేఏసీ..

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(నమస్తే ఉదయం): జిల్లాలో బిసి లకు 42శాతం రిజర్వేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర బిసి జేఏసీ బంద్ ను జిల్లా బిసి జేఏసీ కన్వీనర్ సెవెల్లి సంపత్ అధ్యక్షతన విజయవంతం జరిగింది. శనివారం ఉదయం 5గం,,ల నుండి బిసి జేఏసీ నాయకులు చౌరస్తా చేరుకొని ఆర్టిసి డిపోలో బస్సుల రాకపోకలను నిలిపివేసి బంద్ ను ప్రారంభం చేశారు. 100 కు పైగా బైకులతో జిల్లా కేంద్రంలో ప్రతీ రోడ్డు తిరుగుతూ బంద్ ను విజయవంతం చేయాలని, 42 శాతం బిసి రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలు చేశారు. బంద్ లో పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార సంస్థలు, చిన్న వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు. బిసి జేఏసీ బంద్ కు ఎంఆర్పిఎస్, అంబేద్కర్ సంఘం, మాదిగ కుల సంఘం, వివిధ రాజకీయ పార్టీలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి రాజు, జాయ మల్లేశం, పండుగ హరీష్, దూడల సిద్దయ్య గౌడ్, డాక్టర్ కల్నల్ బిక్షపతి, మెడ శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, రామేశ్వర చారి, మల్లిగారి రాజు చింతకింది మల్లేష్, గదెపాక రాం చందర్, ఉడుగుల కిష్టయ్య, కొల్లిపాక నరసింహులు,చౌదరిపల్లి శేఖర్, కంచె రాములు, నాగపురి కిరణ్ , బక్క నాగరాజు, సాదిక్ అలీ, ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్, వారాల రమేష్, ఎంఆర్పిఎస్ నాయకులు సునీల్, బోట్ల మహేష్, రవీందర్, డాక్టర్ రాజమౌళి, బైరు బాబు, గంగా బావని, రేఖ, లలన శ్రీ, ఉల్లెంగుల సందీప్, శ్రీను, పులిగిల్ల శివ, లోక్కుంట్ల ప్రవీణ్, మేకల కళింగ రాజు, చిర్ర వీరస్వామి, మౌనిక యాదవ్, ప్రశాంత్ యాదవ్, మేకల సమ్మయ్య, అభిలాష్, వెంకన్న, చారి, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తిక్, విఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్లా రాహుల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, చిక్కుడు నాగేష్, చందు, ముక్క విష్ణు, శడ నరేశ్, గడ్డం కృష్ణ, సేవెల్లి మధు, మంగ రామకృష్ణ, కాగితాల అజయ్, కాముని శ్రీనివాస్, రమేష్, సిద్ధులు, శ్రీరామ్, సంజీవ బలమైన సంపత్, సానిక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంఘాలు ఇచ్చిన బందుకు మద్దతుగా సిపిఐ సిపిఎం భారీ ర్యాలీ

బీసీలకు ద్రోహం చేస్తుంది కేంద్ర బిజెపి ప్రభుత్వం

సిపిఐ,సిపిఎం జిల్లా కార్యదర్శులు సిహెచ్ రాజారెడ్డి,మోకు కనకా రెడ్డి.

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు భూస్థాపితం చేయాలని బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలను నాయకులను అడుగడుగునా నిలదీయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి పిలుపునిచ్చారు.

శనివారం రోజున బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బందుకుమద్దతుగా జనగామ జిల్లా కేంద్రంలో జనగామ రైల్వే స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా నుండి బందు చేయిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజారెడ్డి కనకా రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆకాంక్ష మేరకు రాష్ట్ర ప్రభుత్వం

విద్యా ఉద్యోగం స్థానిక సంస్థల్లో బీసీలకు 42% ఇవ్వడానికి శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కేంద్రంలో అధికారంలో బిజెపి బిల్లును ఆమోదించకుండా రాజ్యాంగబద్ధంగా ఉన్న గవర్నర్ ఆర్డినెన్స్ అమలు చేయకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ లో బీసీల రిజర్వేషన్ బిల్లును బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,సిపిఐ నాయకులు జోగు ప్రకాష్, సోప్పరి సోమయ్య, ఆకుల శ్రీనివాస్, మోటే శ్రీశైలం, యాకూబ్, ఈ .అహల్య, బోట్ల శేఖర్, బూడిద గోపి, సుంచు విజేందర్, బోడ నరేందర్, పి. ఉపేందర్, వెంకట మల్లయ్య, లలిత, ప్రశాంత్, పంతం సాయి, ప్రసాద్, అజ్మీర సురేష్ నాయక్, ధర్మాభిక్షం, చలోజ్ మల్లేష్, జయ నాగేష్, ఐలయ్య, రాజు, వీరస్వామి, పి కనక చారి, బిక్షపతి, శ్రీకాంత్

బొట్ల శ్రావణ్, వెంకటేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

టిఆర్పిఆధ్వర్యంలో

బిసిలకు 42% రిజర్వేషన్ లు అమలు చేయాలి: మంద దిలీప్

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు టీఆర్పీ జనగామ జిల్లా నాయకులు మంద దిలీప్ ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో జిట్టబోయిన నరేష్, ఎండి సిరవుద్దీన్ , మల్లేశం, బొంకూరి రమేష్, నక్క యాకయ్య తదితరులు పాల్గొన్నారు..





# గద్వాల జిల్లాలో బీసీ బంద్ సంపూర్ణం

### బీసీ బంద్ లో పాల్గొన్న ప్రధాన పార్టీలు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(నమస్తే ఉదయం)స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరిత, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సరిత, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు పలుకుతూ గద్వాల పట్టణం పురవీధుల గుండా వేరువేరుగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. బీసీ 42శాతం రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యంగ సవదరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయన్నారు. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా తగ్గడానికి వీళ్లేదని స్పష్టం చేశారు. బీసీ బిల్లు ఆమోదించే వరకు పోరాడుతామని వారు హెచ్చరించారు.

### కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం జరిగిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీ లో బిల్లుకు మద్దతు తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వెంటనే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో ని విడుదల చేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల



డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



దుకాణాలు బంద్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### బీసీ రిజర్వేషన్ బిల్లు కేంద్రప్రభుత్వం అడ్డుకుంటుంది: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సరిత

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే రాష్ట్రంలో బీసీ లకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకుంటుందని, బీజేపీ నైజాం రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశం మొత్తం తెలిసిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి సరిత విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలంటూ అఖిలపక్షం బీసీ జేఏసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ బీసీల వైపు ఉద్యమించడానికి సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసి, చిత్తశుద్ధి చాటుకుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు పట్ల బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని, బీసీలకు న్యాయం జరిగేంత వరకు తమ ఉద్యమం కొనసాగించేందుకు బీసీలు ఐక్యతగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె వెల్లడించారు.



బీసీబంద్ లో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల

### కాంగ్రెస్ పార్టీ గల్లీలో రాజకీయాలు చేస్తోంది: బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతునాయుడు

కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు బాసు హన్మంతు నాయుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు,చక్రధర్ రావు,బీచుపల్లి, మోనేష్, కురవ పల్లయ్య, వెంకటేష్ నాయుడు, గంజిపేట రాజు, తదితరులు డిమాండ్ చేశారు. ఢిల్లీలో పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ గల్లీలో డ్రామాలు ఆడుతుందని ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు చట్టసవరణ చేసి 9షెడ్యుల్ లో చేర్చాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బంద్ లో పాల్గొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కపట నాటకాలాడుతూ ప్రజలను మోసం చేస్తోందని, తగిన సమయంలో ప్రజలే వాళ్లకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా పోరాడుతుందని అని వారు అన్నారు.

# రోడ్డెక్కుతున్న మెట్లు

### ఇరుకుగా మారుతున్న రహదారులు

### ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

### చోద్యం చూస్తున్న మునిసిపల్ అధికారులు

గద్వాల ప్రతినిధి, అక్టోబర్18(నమస్తే ఉదయం)ఎవరూ ఏమీ అనకపోతే రోడ్డు మీద కూడా ఇళ్లు కట్టేలా ఉన్నారు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కొంతమంది. గజం జాగా అదనంగా వచ్చే అవకాశం ఉంది అనుకుంటే అది రోడ్డు అయినా సరే ఆక్రమించి నిర్మాణాలు కానిచ్చేస్తున్నారు. మరికొంతమంది అయితే అవకాశం ఉంది కదా, ఎవరి నుంచి ఎలాంటి అభ్యంతరాలు వస్తలేవు కదా... అధికారులు కూ డా ఏమి అనట్లేదు కదా అనుకొని రోడ్డు సగం వరకు ర్యాంపులు ఏర్పాటు చేసుకొని తమ ఇం టిని పొడిగించుకొని నిర్మాణాలు చేస్తున్నారు. ఇలా రోడ్డును ఆక్రమించి ర్యాంపులు ఏర్పాటు చేసుకున్న వారిపై గద్వాల మునిసిపల్ అధికారులకు ఫిర్యాదులు చేస్తే ఆయా గృహ నిర్మాణదారులు తమపై గొడవ చేస్తారన్న భయంతో స్థానిక వీధి వాసులే కొంతమంది ఉండగా, పోయేది నా జాగా కాదు కదా నాకేందుకు లే అని చూస్తూ వెళ్తున్న వారు మరికొంతమంది. ఫలితంగా రోడ్డు ఇరుకుగా మారుతుండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

**ఇరుకుగా మారుతున్న రోడ్లు...**

గద్వాల పట్టణంలో భీంనగర్ రోడ్డు నుంచి రెవెన్యూ కాలనీ, పోలీస్ క్వార్టర్స్ కు వెళ్లే రోడ్డును కొంతమంది ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహ నిర్మాణదారులు రోడ్డు సగం వరకు ఆక్రమించి ర్యాంపులు (మెట్లు) నిర్మిస్తున్నారు. ఫలితంగా వీధులు ఇరుకుగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ర్యాంపు ఉన్న ఇంటిని దాటి కారు లాంటి వాహనం వెళ్లాలంటే అతి కష్టం మీద వెళ్లాల్సిన పరిస్థితి. ఒక్కోసారి కొన్ని వీధుల్లో ద్విచక్ర వాహనదారులు పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు చూస్తున్నా తమ ఓటు బ్యాంకు కోసం



మిన్నకుండా ఉండిపోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే మునిసిపల్ వార్డు అధికారుల అలసత్వం కూడా ఉన్నట్లు మరికొంతమంది చెబుతున్నారు. ఏదిఏమైనా రోడ్డు, మునిసిపల్ స్థలాలను పరిరక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యంగానే ఇలాంటి ఆక్రమణలు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆక్రమణలకు జరిగినట్లు రుజువైతే సుమోటోగా తీసుకొని అక్రమ నిర్మాణాలను తొలిగించాలని కోరుతున్నారు.

**అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం**

రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం నిబంధనలకు పూర్తి విరుద్ధం. అలాంటి నిర్మాణాలను తమ దృష్టికి వస్తే తొలగిస్తాం.
జానకీరామ్ సాగర్,
మున్సిపల్ కమిషనర్, గద్వాల

## గ్రావిటి కెనాల్‌లో జారి పడిన వ్యక్తిని కాపాడిన ఎస్.డి.ఆర్.ఎఫ్, అగ్నిమాపక , పోలీస్ బృందాలు

### చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు గ్రావిటి కెనాల్ లో పడ్డ జాయింట్ వీల్ నిర్వాహకుడు



గద్వాల జిల్లా ప్రతినిధి(ధరూర్) అక్టోబర్ 18(నమస్తే ఉదయం) రిజర్వాయర్ సమీపంలో చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు గ్రావిటి కెనాల్ లో జారీ పడగా, ఎస్.డి.ఆర్.ఎఫ్ %ు% అగ్నిమాపక , పోలీస్ బృందాలు కెనాల్ పడిన వ్యక్తిని సురక్షితంగా బయటకు తీశారు. ఈ ఘటన శనివారం ధరూర్ మండలం గూడెందొడ్డి రిజర్వాయర్ వద్ద చోటు చేసుకుంది. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ కు చెందిన తనాజీ అనే యువకుడు ఆయా ప్రాంతాలలో జరుగు ఎగ్జిబిషన్లు, జాతర్లలో జాయింట్ వీల్ ఏర్పాటు చేసి జీవనోపాధి పొందుతున్నాడు. ఈ క్రమంలో కేటిదొడ్డి మండలంలో జరుగుతున్న పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతరలో జాయింట్ వీల్ ఏర్పాటు చేశాడు. శనివారం మధ్యాహ్నం తనాజీ తన సహచరుడు రమేష్‌తో కలిసి చేపలు పట్టేందుకు గూడెందొడ్డి రిజర్వాయర్ వద్దకు వెళ్లారు. చేపలు పట్టేందుకు రమేష్ పూర్తిగా గ్రావిటి కెనాల్‌లోకి దిగగా, తనాజీ కూడా కెనాల్ లోకి దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ప్రమావశాత్తు తనాజీ సుమారు 25 అడుగుల ఎత్తు నుండి జారి గ్రావిటి కెనాల్‌లో పడిపోయాడు. ఈ ఘటనను గమనించిన రమేష్ అనే వ్యక్తి తక్షణమే డయల్ 100 కు ఫొన్ చేసి ధరూర్ పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న ధరూర్ పోలీస్ సిబ్బంది రామిరెడ్డి, వినోద్ కుమార్‌లు సంఘటన స్థలానికి బయలుదేరుతూ, వివరాలను ధరూర్ ఎస్సై శ్రీహరి కి ఫోన్ లో సమాచారం అందించారు. ధరూర్ ఎస్సై శ్రీహరి జరిగిన సంఘటనను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు దృష్టి కి తీసుకెళ్లడంతో జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు ఎస్‌డీఆర్ఎఫ్ (%ాణ=ఖీ) ు% ఫైర్ డిపార్ట్‌మెంట్ సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న వారు సాహసోపేతంగా రక్షణ చర్యలు చేపట్టి గ్రావిటి కెనాల్ లో పడిన తనాజీని ప్రాణాలతో రక్షించి ఒడ్డుకు చేర్చారు. ఈ ఘటనలో తనాజీకి తీవ్రంగా గాయపడటంతో చికిత్స కోసం గద్వాల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంచారం అందిన వెంటనే, తక్షణమే స్పందించిన పోలీస్, ఎస్‌డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది కృషిని వారి కుటుంబ సభ్యులు మరియు మండల ప్రజలు అభినందించారు. సాహసోపేతంగా సహాయక చర్యలు చేపట్టి కెనాలో పడిన యువకుడిని రక్షించిన వారిలో ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందం, ఫైర్ ఆఫీసర్ రాకేష్, కానిస్టేబుల్ గౌస్, ధరూర్ ఎస్సై శ్రీహరి, కానిస్టేబుల్స్ వినోద్, రామ్ రెడ్డి, దివాకర్లు ఉన్నారు.



మద్యం షాపుల దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎక్సైజ్ అధికారులు



మద్యం షాపులకు టెండర్లు వేయటానికి వచ్చిన దరఖాస్తుదారులు

### చివరి రోజు మద్యం దుకాణాల

## దరఖాస్తులకు భారీ స్పందన

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (నమస్తే ఉదయం)ఈసారి మద్యం షాప్‌ల ఏర్పాటుకు ఆశించిన మేర దరఖాస్తులు రావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నింపుకోవడానికి రెండు నెలల ముందే మద్యం దుకాణాల టెండర్లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నది. గతంలో ఉన్న టెండర్ లైసెన్స్‌ల గడువు ముగియక ముందే నోటిఫికేషన్‌ను జారీచేసి దరఖాస్తులు స్వీకరించింది. ఎక్కువ దరఖాస్తులు వస్తే భారీగా ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది.కానీ, ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదు. గతంలో ఉన్న రూ.2 లక్షల టెండర్ ఫీజును ప్రస్తుతం రూ.3 లక్షల ఫీజుకు (నాన్ రీఫండబుల్ )పెంచింది. దీంతో వ్యాపారుల నుంచి స్పందన కరువైంది చెప్పుకోవచ్చు.

**ముగిసిన మద్యం టెండర్లు**

తెలంగాణలో మద్యం షాపుల దరఖాస్తులకు గడువు శనివారంతో ముగిసింది. జోగుళాంబ గద్వాల జిల్లాలో మొత్తం 34 మద్యం దుకాణాలకు చివరి రోజు భారీగా టెండర్లు దాఖలయ్యాయి. మద్యం దుకాణాల దరఖాస్తులకు శనివారం చివరి రోజు కావడంతో దరఖాస్తుదారుల నుంచి భారీ స్పందన వచ్చింది. శుక్రవారం వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం 34 మద్యం దుకాణాలకు 467 దరఖాస్తులు వచ్చాయి. చివరి రోజు ఏకంగా 256 దరఖాస్తులు అందాయని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. దీంతో మద్యం టెండర్ల ప్రక్రియ ముగిసింది. ఈనెల 23న డ్రా ద్వారా వైన్ షాపులకు లైసెన్స్ లు ఇవ్వనున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

**భారీగా తగ్గిన దరఖాస్తులు**

అయితే రాష్ట్ర వ్యాప్తంగా మద్యం టెండర్లకు అనూహ్యంగా స్పందన తగ్గినట్లు తెలుస్తోంది. గతంలో(2023-2025) జోగుళాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా 36 మద్యం దుకాణాలకు గాను 1179 దరఖాస్తు టెండర్లు దాఖలయ్యాయి. ఈసారి 2025-2027 సంవత్సరానికి జిల్లాలో మొత్తం 34 మద్యం దుకాణాలకు టెండర్లు ఆహ్వానించగా సుమారు 723 దరఖాస్తులు అందాయి. ఆశించిన స్థాయిలో దరఖాస్తులు అందలేదు. దరఖాస్తుల గడువు చివరి రోజున ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీని కోసం దరఖాస్తులు పెంచేందుకు గాను... గతంలో లైసెన్సులు పొందిన వారికి స్వయంగా సందేశాలు పంపి మరీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరినట్లు తెలుస్తోంది. జోగుళాంబ గద్వాల జిల్లా సరిహద్దు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెరుగైన మద్యం పాలసీతో పాటు అన్ని రకాల మద్యం బ్రాండ్ అందుబాటులో తీసుకరావడంతో గద్వాల జిల్లాలో మద్యం దుకాణాలకు తక్కువ స్థాయిలో అందినట్లు తెలుస్తోంది. దీనికి తోడు టెండర్ లో పాల్గొన్నడానికి రూ.3లక్షలు చలాన్ కూడా ఒక్కింత కారణమని చెప్పొచ్చు



## గద్వాల జిల్లాలో బీసీ బంద్ సంపూర్ణం

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(నమస్తే ఉదయం)బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం జిల్లాలో నిర్వహించిన బంద్ కు అన్ని రాజకీయ పార్టీలతోపాటు పలు ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. దీంతో శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే జిల్లాలో బంద్ కొనసాగింది. జిల్లా కేంద్రంలోని గద్వాల్ ఆర్టీసీ డిపో ముందు బీసీ సంఘాలు, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, అఖిలపక్ష నాయకులు ధర్నా నిర్వహించారు. బస్సులు బయటకు రాకుండా డిపోల ముందు బైఠాయించారు. ఆర్టీసీ డిపోల్లో నుంచి బస్సులు కదలట్లేదు. దీంతో డిపోలకే ఆర్టీసీ బస్సులు పరిమితమయ్యాయి. ఇక వ్యాపార, వాణిజ్య వర్గాలు కూడా బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలపడంతో దుకాణాలు తెరచుకోలేదు. దీంతో జన జీవనం స్తంభించిపోయింది. బస్సుల కోసం రోడ్లపై ప్రజలు ఎదురుచూస్తున్నారు. బస్సులు నడవకపోవడంతో ప్రైవేటు వాహనాల్లో గమ్య స్థానాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ అన్ని పార్టీలను అన్ని సంఘాలను గత రెండు రోజులుగా సమన్వయపరిచి బందు విజయవంతం చేయడానికి తీవ్రంగా కృషి చేసింది. దీంతో సంపూర్ణ బంద్ జరిగింది విడివిడిగా కలివిడిగా కలిసిమెలిసి బందు పాటిస్తూనే ఎవరి ఉనికిని వారు చాటుకోవడం ఇందులో కొసమెరుపు. అన్ని పార్టీలు ముక్తకంఠంతో బీసీల రిజర్వేషన్లు అమలు చేయాలని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే దాకా వదిలిపెట్టేది లేదని ఆయా పార్టీల నాయకులు బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం కాదని ఆచరణలో నిజాయితీని నిరూపించుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా అఖిల పక్షం ఆధ్వర్యంలో జరిగిన బంద్ లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు, టీపీఫ్ రాష్ట్ర కోశాధికారి ప్రభాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, టీజేఎస్ ఆలూరు ప్రకాష్ గౌడ్, పీడీఎస్ యు గంజిపేట రాజు, బీఆర్ఎస్ వి కుర్వ పల్లయ్య, బహుజన రాజ్యసమితి వాల్మీకి, వినోద్, హుస్సేన్,టీపీఫ్ నాగన్న, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మోహన్, ఆటో మక్బూల్, ఎఐఎస్ఎఫ్ ప్రవీణ్, ఎఐవైఎఫ్ కృష్ణ, సిపిఐ రంగన్న తదితరులు పాల్గొన్నారు. ఈ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంటులో బిల్లు చేయకుండా బీసీల రిజర్వేషన్లు ఎలా అమలు అవుతాయని వారు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిల్లు ఆమోదింపజేసి రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని ఆయా పార్టీల నాయకులు పేర్కొన్నారు. రిజర్వేషన్లు అమలు చేసేదాకా అఖిలపక్షాలను పార్టీలను ఏకం చేసి ఢిల్లీలో తమ నిజాయితీని నిరూపించుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్టిసి అధికారులు ఒక్క బస్సులు కూడా బయటకి పంపకుండగా బందు పాటించడం అందుకు పోలీసు అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున బందుకు వచ్చి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా బంద్ జరగడానికి సహకరించారు. ముఖ్యంగా మొత్తం సమాజం ఏకమై బీసీల బంద్ కు రావటం బీసీల విజయానికి నిదర్శనమని సమాజంలో బీసీల రిజర్వేషన్ ఎంత అవసరం ఉందో ఈ బందు తెలియజేస్తుందని అన్ని పార్టీలు చిత్తశుద్ధితో భవిష్యత్తులో బీసీల రిజర్వేషన్ కోసం పాటుపడాలని అందరూ కోరటం శుభసూచకం.

## ప్రజలకు మెరుగైన న్యాయ సేవలు అందించాలి

### కోర్టులకు వచ్చే కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు:హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి



జిల్లా కోర్ట్ నూతన భవనాలకు భూమి పూజ చేస్తున్న హైకోర్టు జడ్జీలు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(నమస్తే ఉదయం): జనగామ పట్టణ శివారు చంపక్ హిల్స్ లో 10 ఎకరాల్లో జిల్లా నూతన కోర్టు భవన నిర్మాణ సముదాయాలకు శనివారం హై కోర్టు జడ్జిలు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో కొత్తగా నిర్మించే భవనం లో అన్ని సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలుచేపట్టామన్నారు. కక్షిదారులు కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుద్దాల చలపతి రావు, మధుసూదన్ రావు, రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, సీనియర్ సివిల్ జడ్జిలు సి. విక్రమ్, సుచరిత, డిసిపి రాజమహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పాగుంట వెంకన్న జాతరకు వేళాయే



పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం



మైదానంలో ఏర్పాటు చేసిన జాయింట్ వీల్స్



ఆలయ ఈఓ పురేందర్



కొలువుదీరిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ముఖ చిత్రం

### నేటి నుంచి ప్రారంభం కానున్న పాగుంట శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### అక్టోబర్ 22న స్వామి వారి రథోత్సవం

### పది రోజుల పాటు కొనసాగనున్న వేడుకలు

గద్వాల ప్రతినిధి, అక్టోబర్18 (నమస్తే ఉదయం)అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలకు వేళైంది. కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 19, ఆదివారం నుంచి ప్రారంభం కానుండడంతో జాతర మైదానంలో సందడి నెలకొంది. పది రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే ఉత్సవాలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. ఇందుకోసం ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే జాతర ప్రాంగణంలో గుడారాలు వెలిశాయి.బ్రహ్మోత్సవాలకు తెలంగాణ నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. అక్టోబర్ 19న ఆదివారం మొదటి రోజు బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారికి విష్ణు సహస్రస్తోత్ర నామపారాయణం, కల్యాణోత్సవం, ప్రభోత్సవం, ధ్వజారోహణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి బ్రహ్మోత్సవాలు ప్రారంభించనున్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో ఇప్పటికే వివిధ రకాల అంగళ్లు వెలిశాయి. పిల్లల కోసం ప్రత్యేకంగా ఆటల ప్రాంగణాన్ని ఏర్పాటు చేశారు. జాయింట్ వీల్, బ్రేక్ డ్యాన్స్ ఇతర ఆటలకు సంబంధించి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. అమావాస్య రోజున నిర్వహించనున్న స్వామివారి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. స్వామివారికి దాసంగాలు సమర్పించేందుకు గ్రామస్తులు సన్నద్ధమవుతున్నారు

**22న స్వామి వారి రథోత్సవం....**

కేటిదొడ్డి మండలంలోని వెంకటాపురంలో కొలువుదీరిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభంకానున్నాయి. అక్టోబర్ 19 ఆదివారం శ్రీలక్ష్మీవెంకటేశ్వ స్వామి వారికి అంకురారోపణము, అక్టోబర్ 20 సోమవారం ఉదయం సుప్రభాత సేవ, ధ్వజారోహణం సాయంత్రం విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణం, ధ్వజారోహణంతో ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. అక్టోబర్ 21న మంగళవారం ఉదయం 10.30 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం, సాయంత్రం 6 గంటలకు ప్రభోత్సవం, కార్తీక శుద్ధ పాడ్యమి అక్టోబర్ 22 బుధవారం సాయంత్రం 6 గంటలకు స్వామి వారి రథోత్సవం, విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణము, అక్టోబర్ 23 గురువారం ఉదయం 5 గంటలకు స్వామి వారికి సుప్రభాతసేవ, ఉదయం 10 గంటల నుండి నిత్య హోమం, మహా పూర్ణాహుతి, చక్రస్నానం, సాయంత్రం స్వామి వారి పల్లకి సేవ, విశేష పూజ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆలయ ఈఓ పురేందర్ తెలిపారు.

**బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

పాగుంట శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమవుతున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఆలయ ఈఓ పురేందర్ ఆధ్వర్యంలో తాగునీటి, మౌలిక వసతులతో పాటు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణం, ఆవరణలో షామియానాలు, క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలకు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు జాతరకు వచ్చి స్వామివారిని దర్శించి మొక్కులు చెల్లించనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ, రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య అదేశాల మేరకు గద్వాల సీఐ టి.శ్రీను, కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు పర్యవేక్షణలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో బీసీ బంద్ విజయవంతం



ఆరాంఘర్ చౌరస్తాలో బైఠాయించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు



ఆరాంఘర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు



బుద్వేల్ లో సీపీఐ నాయకులు

బుద్వేల్, అక్టోబరు 18 (నమస్తే ఉదయం): బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తు బీసీ సంఘాల ఐక్య వేధిక పిలుపు మేరకు శనివారం నిర్వహించిన బీసీ బంద్ రాజేంద్రనగర్ సర్కిల్ లో విజయవంతమైంది. బీసీ సంఘాల ఐక్యవేధిక నాయకులు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామక్రిష్ణ ఆధ్వర్యంలో జరిగిన బంద్ కార్యక్రమం లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆరాంఘర్ చౌరస్తాలో 15 నిమిషాల పాటు జరిగిన రాస్తారోకో లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ పాల్గొని రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ లకు చట్టసభలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనన్నారు. 56శాతం జనాభ ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అన్యాయం జరుగుతు వస్తుందన్నారు. బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, రాజేంద్రనగర్ సర్కిల్ బీసీ జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ మాట్లాడుతూ, 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చాలన్నారు. పన్నులు కడుతు, చమటోడ్చి ఈ దేశ, రాష్ట్ర సంపదను సృష్టించే బీసీలు దేశ సమ గ్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. 79సంవత్సరాలుగా బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతు వస్తుందన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు తమ ఉద్యమాన్ని ఆపేదిలేదన్నారు. నిరసన కార్యక్రమంలో ఆఖిల పక్ష పార్టీల నాయకులు తలారి మల్లేశ్, వై.శ్రీధర్, ఎం.కొమురయ్య, పి.మల్లేశ్ యాదవ్. ఎం.రామేశ్వర్ రావు , పుస్తకాల నర్సింగ్ రావు, కన్యగారి నర్సింహ్మారెడ్డి, రావుల జంగయ్య, అడికె అర్జున్, అడికె రాజు, కె క్రిష్ణమాచారి, చెరుకు అమరేందర్, బండారి శంకర్, మీసాల లక్ష్మీ నివాస్, సరికొండ వెంకటేశ్, డి. సత్యనారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**మద్యాహ్నం 2 గంటల వరకు డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు :**

బీసీ సంఘాల ఐక్యవేధిక నాయకుల పిలుపు మేరకు రాజేంద్రనగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు మద్యాహ్నం 2 గంటల వరకు డిపోలకే పరిమితమైనాయి. రెండు గంటల తర్వాత బస్సుల రాకపోకలు జరిగాయి. ఆరాంఘర్ రూరల్ బస్ స్టాప్ లో కూడా మద్యాహ్నం వరకు ఆర్టీసీ బస్సులు రాకపోడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రైవేటు బస్సులు, వాహనాల లో ప్రయాణికులు తమ గమ్య స్థానాలకు వెళ్లారు. రాజేంద్రనగర్ మండలంలోని ప్రైవేటు పాఠశాలలు ముందుగానే సెలవు ప్రకటించుకోగా, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోకి శనివారం ఉదయం విద్యార్థులు వచ్చాక బీసీ రిజర్వేషన్ల అమలు కోసం పోరాడుతున్న నాయకులు వచ్చి ప్రభుత్వ విద్యాలయాలను బంద్ చేయించారు.

**వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బీసీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని నినాధాలు చేశారు. బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి. భిక్షపతి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రీసెర్చ్ స్టేషన్లు, కళాశాలలలో నల్లబ్యాడ్జీలు దరించి నిరసన చేపట్టారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగులు డాక్టర్ వన్నోజ్ సుదాకర్, డాక్టర్ దామోధర్ రాజు, ఎం.శ్రీనివాస్ యాదవ్, దశరథ, కవిత, సుమలత, జయరాం, డాక్టర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తు ను పర్యవేక్షించిన రాజేంద్రనగర్ డీసీపీ యోగేశ్ గౌతమ్, ఏసీపీ తుల శ్రీనివాస్ లు

బీసీ బంద్ నేపథ్యంలో రాజేంద్రనగర్ డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ పర్యవేక్షణలో రాజేంద్రనగర్, మైలార్ దేవుపల్లి, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రోరెడ్డి, నరేందర్ , నాగేశ్వర్ రావు లు బందోబస్తు ను పర్యవేక్షించారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం లో బీసీ ఉద్యోగులు



రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో



ఆరాంఘర్ చౌరస్తాలో పోలీసుల బందోబస్తు



ఆరాంఘర్ చౌరస్తాలో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) అక్టోబర్ 18 శనివారం బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త బంద కు అన్ని పార్టీల మద్దత్తు తెలిపాయి. ఘట్కేసర్ మున్సిపాలిటీలో మండల బీసీ సంఘం అధ్యక్షులు సంజీవ ముదిరాజ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు బందులో పాల్గొని వ్యాపార వాణిజ్య సముదాయాలు పాఠశాలలు. అత్యవసర సేవలు అయినా వైద్యశాలలు మెడికల్ షాపులు మినహా అన్ని సంపూర్ణంగా బంద్ చేయించారు. ఈ ఆయన మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్. బిజెపి పార్టీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, టిడిపి పార్టీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్, టీ. జె ఎస్ పార్టీ అధ్యక్షులు మారం లక్ష్మారెడ్డి, నాయకులు ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ సారా శ్రీనివాస్ గౌడ్, డొంకిని బిక్షపతి గౌడ్, బీసీ సంఘం నాయకులు విజయకుమార్ ముదిరాజ్, సహకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్, మాజీ కౌన్సిలర్లు బండారి ఆంజనేయులు గౌడ్, షేక్ జహంగీర్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సారా మురళి గౌడ్, వరికుప్పల లింగస్వామి, బొక్క విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ రావు, దీకొండ రఘు, కొర్రెముల మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ప్రతాప్ సింగారం సర్పంచ్ శివ, బొక్క కృష్ణారెడ్డి, బొంత సుధాకర్, మందాడి శ్రీనివాస్ రెడ్డి, రామోజీ, కరుణాకర్, దేశం బాలరాజు, అభిమాన్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఎండి నజీర్, నాగరాజు గౌడ్, బర్ల రాములు ముదిరాజ్, రాజా చారి, శ్రీశైలం ముదిరాజ్, భానుక నవీన్. బిజిలి సదానందం, రోడ్డ యాదగిరి, లక్ష్మయ్య, పొట్ల చెరువు శరత్, భోగ అర్జున్, బబ్బురి శ్రీనివాస్ గౌడ్, ముత్యం రెడ్డి, ఎదగని శ్రీరాములు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఎండి సిరాజ్ .బిఆర్ఎస్ పార్టీ. బిజెపి పార్టీ. తెలుగుదేశం పార్టీ. కోదండరాం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## 42% బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి....



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( దమ్మాయిగూడ మున్సిపల్ ) అక్టోబర్ 18 ( నమస్తే ఉదయం ) :- బిసి జేఏసీ పిలుపుమేరకు అఖిలపక్ష నాయకులు దమ్మాయిగూడ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రాణించేందుకు రిజర్వేషన్ అవసరమన్నారు. జనాభా తమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రనిత శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు రామారావు, పలు పార్టీల బీసీ సంఘాల నాయకులు పాండాల యాదగిరి గౌడ్, హరి గౌడ్, ప్రసాద్ గౌడ్, వీరేష్, మహేష్, కొప్పుల వీరేష్, ఈగ శ్వేత, సుజాత, సంపత్ తదితరులు ఉన్నారు.

## కప్పాస్ కిసాన్ యాప్‌లో పత్తి అమ్మకాల కోసం స్లాట్ బుకింగ్ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(నమస్తే ఉదయం): పత్తి అమ్మకాలు కప్పాస్ కిసాన్ యాప్ ద్వారా తప్పనిసరి %-% రైతులు తప్పనిసరిగా స్లాట్ బుకింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. రైతులు తమ పత్తి (కప్పాస్) అమ్మకాలను "కప్పస్ కిసాన్ యాప్ " ద్వారా తప్పనిసరిగా నమోదు చేసుకుని స్లాట్ బుకింగ్ చేయాలని సూచించారు. కప్పస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి మార్కెట్ విక్రయాల్లో పారదర్శకతను పెంపొందించడం, రైతులకు సరైన ధర అందించడం, మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు విక్రయించే అవకాశం కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు.

యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ విధానం:

రైతులు తమ ఆధార్ నంబర్, పంట వివరాలు, మరియు క్రాప్ బుకింగ్ వివరాలతో "కప్పస్ కిసాన్ " యాప్‌లో లాగిన్ కావాలి.యాప్‌లోని "స్లాట్ బుకింగ్ " ఆప్షన్‌ను ఎంచుకొని, పత్తి అమ్మకానికి కావలసిన తేదీ, కొనుగోలు కేంద్రం / గిన్నింగ్ మిల్, బేల్స్ సంఖ్య, మరియు అంచనా బరువు వివరాలు నమోదు చేయాలి. వివరాలు సరిగ్గా నమోదు చేసిన తర్వాత, రైతు మొబైల్‌కి స్లాట్ కన్ఫర్మేషన్ ఎస్ఎంఎస్ (బుకింగ్ ఐడి) వస్తుంది.స్లాట్ బుకింగ్ కన్ఫర్మేషన్ ఎస్ఎంఎస్ లేకుండా మార్కెట్‌లో అమ్మకం చేయడం సాధ్యం కాదు.రైతులు ముందుగా తమ మొబైల్ నంబర్ సరిగా ఉందో లేదో తనిఖీ చేయాలని... తప్పు మొబైల్ నంబర్ ఉన్న రైతులు, సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి (ఎఈఓ) ద్వారా ఫోన్ నంబర్ సవరణ (కరెక్షన్) చేయించుకోవాలన్నారు. ఫోన్ నంబర్ సరిగా లేకపోతే స్లాట్ బుకింగ్ కన్ఫర్మేషన్ రాదని, దాంతో పత్తి అమ్మకానికి అనుమతి ఉండదన్నారు.

కౌలు రైతుల కోసం ప్రత్యేక సూచన: కౌలు రైతులు తప్పనిసరిగా తమ వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించి "కప్పస్ కిసాన్‌యాప్"లో నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అద్దె భూమి వివరాలు, పంట వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు.రిజిస్ట్రేషన్ చేయని కౌలు రైతులు ప్రభుత్వ గుర్తింపు మార్కెట్ కేంద్రాల్లో అమ్మకానికి అనుమతి పొందరన్నారు.

రైతులకు కలిగే ప్రయోజనాలు: యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేయడం వల్ల మార్కెట్‌లో పారదర్శకత ఉంటుందన్నారు.రైతులు తమకు అనుకూలమైన తేదీ, కేంద్రం ఎంచుకోవచ్చన్నారు. మద్దతు ధరలు ప్రభుత్వం స్లాట్ బుకింగ్ ఆధారంగా అమలు చేస్తుందన్నారు.రిజిస్ట్రేషన్ రికార్డులు భవిష్యత్ పథకాలు, బీమా ప్రయోజనాలకు ఉపయోగపడతాయన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీలు, ఎఈఓ లు గ్రామస్థాయిలో రైతులకు యాప్ వినియోగంపై విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## జనగామలో గాంధీ నాయక్‌కు సన్మానం



జనగామ లో గాంధీ నాయక్ ను సన్మానిస్తున్న ముగ్గురు పిల్లల తండ్రులు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్రము లో ముగ్గురు పిల్లల నిబంధన ఎత్తి వేయడానికి అలుపెరగని ఉద్యమం చేసిన, జాయింట్ ఆక్షన్ కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు . తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు అభిమాన్ గాంధీ నాయక్ ధరావత్ ను శనివారం జనగామ జిల్లా కేంద్రం లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముగ్గురు పిల్లల తల్లిదండ్రులు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాంధీ నాయక్ మాట్లాడుతూ 31బిమేబి1995 తర్వాత తెలంగాణా రాష్ట్రం లో ఇద్దరికి మించి పిల్లలకు జన్మించిన తల్లి దండ్రులకు గ్రామీణ ప్రాంత ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం లేదన్నారు. ఆ జి.ఓ రద్దుచేయాలనీ గత 12 సంవత్సరాల నుండి రాష్ట్రంలోని అన్ని రాజకీయా పార్టీల కలయిక తో రాష్ట్ర జేఏసీ ని ఏర్పాటు చేసి వివిధ రూపాల్లో ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ఈ ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి ముగ్గురు పిల్లల నిబంధనలను ఎత్తివేసిందన్నారు. అందుకు ప్రభుత్వానికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ముగ్గురు పిల్లల తల్లిదండ్రుల నాయకులు మాట్లాడుతూ మా చిరకాల కలలను నిజం చేసిన గాంధీ నాయక్ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గణిపాక మహేందర్ లింగాల ఘనపూర్ మండల అధ్యక్షులు నర్సింగ రమేష్, బొజ్జం లక్ష్మణ్, నర్సింగ కిరణ్, కొండ్రా యోనా తదితరులు పాల్గొన్నారు

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు



బుద్వేల్, అక్టోబరు 18 (నమస్తే ఉదయం) : ఈ నెల 19న ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు గగన్పహడ్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని డోల్డ్ డ్రాప్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గగన్పహడ్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వర కాలనీ, నేతాజీనగర్, సీతాడెల్ హోటల్ లేన్, జి కాటేదాన్ అండర్ బ్రిడ్జి ఎడమ వైపు భాగం లో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుం దన్నారు. ఈ అసౌకర్యానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.



రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన శ్రీ లక్ష్మీ దేవీ పూజలలో పాల్గొన్న విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీ రామ్మోహన్, డీ ఈ రత్నాకర్ రావు లు

## రాజేంద్రనగర్ విద్యుత్ డీఈ కార్యాలయంలో శ్రీ లక్ష్మీ దేవీ పూజలు

బుద్వేల్, అక్టోబరు 18 (నమస్తే ఉదయం) : శ్రీ లక్ష్మీదేవీ ఆశీస్సులతో రాజేంద్రనగర్ సర్కిల్ విద్యుత్ సంస్థ అభ్యున్నతిలో ముందుకు సాగాలని సర్కిల్ విద్యుత్ ఎస్ఈ శ్రీరామ్మోహన్ అన్నారు. శివరాంపల్లి లోని రాజేంద్రనగర్ సర్కిల్ డీఈ కార్యాలయంలో జరిగిన శ్రీ లక్ష్మీదేవీ పూజలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రత్నాకర్రావు, అకౌంట్ ఆఫీసర్ ఎస్ శేఖర్, ఈఆర్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి నాగమణి జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీహరి, ఎం. కమలాకర్ లు పాల్గొన్నారు.



రాష్ట్ర బీసీ జేఏసీ అఖిలపక్ష పార్టీల చేపట్టిన బందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు...

## బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం 42% రిజర్వేషన్ కల్పించాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి(అల్వాల్) అక్టోబర్ 18 ( నమస్తే ఉదయం) రాష్ట్ర బీసీ జేఏసీ అఖిలపక్ష పార్టీలు సంఘాలు శనివారం మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు అల్వాల్ లో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీసీ జేఏసీ బందు కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తెలంగాణ బంద్ కు మద్దతుగా కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ ఆధ్వర్యంలో అల్వాల్ ఇందిరా గాంధీ విగ్రహం కూడలి నుండి ఈసేవ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ లో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలని ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ లను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు లుగా వాడుకుంటున్నాయి కానీ వారి రాజకీయ ఎదుగుదలకు అడ్డుకుంటున్నాయని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్ లో చట్టం తీసుకురావడానికి అన్ని పార్టీలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి ఉదయ్ కుమార్ భాస్కర్ సి ఎల్ యాదగిరి రాజసింహారెడ్డి కృష్ణ గౌడ్ మల్లెల శివ బలవంత్ రెడ్డి నాగేశ్వరరావు శ్రీనివాస్ గౌడ్ సర్వేష్ యాదవ్ శ్రీశైలం యాదవ్ మధు శకుంతల నాయుడు వీనస్ మేరీ బబిత నిర్మల పద్మ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




ఉప్పల్ బస్సు డిపో ముందు దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపిన బీసీ నాయకులు...

## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించారు

మల్కాజిగిరిజిల్లా ప్రతినిధి ( ఫిర్జాదిగూడ మున్సిపల్ ) అక్టోబర్ 18 ( నమస్తే ఉదయం ) ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ బస్ డిపో ముందు బీసీ సంక్షేమ సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వేముల కేశవానంద్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ డిపో ముందు దిష్టిబొమ్మను దహనం చేసి రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేముల నాదం గౌడ్ తో పాటు పంజాల జైహింద్ గౌడ్ సినీ హీరో, గుజ్జ రమేష్, రాష్ట్ర కార్యదర్శి , బిజెపి నాయకులు గిరి గౌడ్, శంకర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గా, రాష్ట్ర మహిళా సంఘం కార్యదర్శి శారద, బీసీ మహిళా సంఘం నాయకురాలు విజయలక్ష్మి గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ శాఖ ఉపాధ్యక్షురాలు అంజమ్మ, మహిళా నాయకురాలు పరమేశ్వరి, శరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733